# సూర్య

17వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,8 మార్చి 2024




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలి

**– ఐటిడిఏ పీఓ కావూరి చైతన్య**




**చింతూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ సమతుల్యానికి పాటుపడాలని చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఐటీడిఏ మీటింగ్ హాల్లో ఎపికోర్ & యునిసెఫ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని వైద్యాధికారులకు, సూపర్వైజర్స్ కు గ్రీన్ & క్లైమేట్ రీసైలెంట్ హెల్త్ కేర్ ఫెసిలిటీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో సమతుల్యత లేనందున రకరకాల మార్పులు అనగా అధిక ఉష్ణోగ్రత్తలు, అకాల వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయని అట్టి విపత్తుల నివారణకు ముఖ్యంగా గ్లోబల్ వార్మింగ్ తగ్గించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో వచ్చే వర్ష కాలంలో విధిగా చెట్లు నాటాలని, ఆసుపత్రులలో శుభ్రత వాతావరణం ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి భాస్కర రెడ్డి,సీనియర్ సైంటిస్ట్,యూనిసెఫ్ కన్సుల్టేన్ట్ హైదరాబాద్ వారు పై కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్.కోటిరెడ్డి, సూపరింటెండెంట్,సి హెచ్ సి,,డివిజన్ లోని వైద్యాధికారులు, సూపర్వైజర్స్,ఎపికోర్ యూనిసెఫ్ నుంచి కాళేశ్వరరావు,నిర్మలకుమారి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం





**– కొండబాబు**

**కాకినాడ, మేజర్‌న్యూస్:** కనులు తెరిచిన క్షణం నుంచి స్త్రీ తన కుటుంబ బంధం కోసం, కుటుంబ బాధ్యత కోసం, అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి స్త్రీ పాత్రకు న్యాయం చేకూరిస్తుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. కాకినాడ సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగు మహిళలు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్న సీనియర్ తెలుగు మహిళా నాయకురాలు కలగా శివరాణి, మాజీ మహిళా కార్పొరేటర్స్ మల్లిపూడి నాగ దీపిక, తుమ్మల సునీత, గుజ్జు దుర్గ, బంగారు సూర్యావతి, అంబటి క్రాంతి లను సత్కరించి అనంతరం తెలుగుదేశం పార్టీ మహిళా శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మహిళ ఒక అమ్మగా జన్మనిచ్చి, భార్యగా కుటుంబ బాధ్యతలను మోస్తూ, అక్క చెల్లిలగా కష్టాల్లో కుటుంబానికి తోడుగా నిలిచి, కుతురిగా ప్రేమను పంచి ఇలా ఎన్నో రకాలుగా మహిళలు ఏదో ఒకచోట తమ కర్తవ్యన్ని నిర్వర్తిస్తూనే ఉన్నారని, మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ, స్వయం సమృద్ధి సాధించిన నాడు సమాజం అభివృద్ధి చెందుతుందని, కుటుంబానికి, సమాజానికి, దేశాభివృద్ధికి మహిళల సేవ, త్యాగం కృషి అభినందనీయమని, మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పెద్దపేట వేయడం జరిగిందని, ఆనాడు ఎన్టీఆర్ మహిళా రిజర్వేషన్లుతో పాటు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి తోడ్పాటు అందించడం జరగగా, తదుపరి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక తోడ్పాటుకు స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందించి వారిని ఆదుకోవడం జరిగిందని, నేడు వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగాను మహిళలను మోసం చేసి దోచుకోవడం జరుగుతుందని, వైసిపి ప్రభుత్వం పెంచిన ధరలు, పన్నులతో మహిళలు ఆర్థికంగా కుదేలయ్యారని రాబోయే తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, కొల్లు కుమారి, దేవు జయలక్ష్మి, మీసాల సునీత, కోపానతి నాగ కుమారి, రిక్కా లక్ష్మి, వడిసల దాలమ్మా, పిర్ల లక్ష్మి ప్రసన్న, నల్లూరి తులసి, బుర్రా అప్పలనర్సమ్మ, మూగు చిన్ని, వీరాంరెడ్డి వెంకటలక్ష్మి, రమ్య, తిరిది ఎల్లయ్యామ్మ, వానపల్లి జ్యోతి, కలగా సువర్ణ, కుసుమ కుమారి, గ్రంధి కాశీరత్నం, లంకా నాగమణి, పట్నాల రాఘువమ్మా, గూడాల సత్య దేవి, దుంప సూర్యకుమారి, రామలక్ష్మి, రమాదేవి, స్వాతి, రహీనా, జగదంబ, సాకా కుమారి, ఆదిలక్ష్మి, తలారి వెంకటలక్ష్మి, పల్లా లక్ష్మి, పొంగా సత్య, తమ్మన ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ స్టాల్స్ ఆకస్మిక తనిఖీ





**– అనుమతులు లేకుండా తయారీపై నోటీసులు జారీ**
**– స్టాంప్ లేని తూకం యంత్రం వినియోగంపై కేసు**
**– నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపదార్ధాలు ఉండాలన్న అధికారులు**
**– నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల పరిసరాలు మరియు కిచెన్లు పరిశుభ్రముగా వుంచాలని, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహార పదార్ధములు అందించాలని, లేనిచో సంబందిత స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జారుగుతుందని రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పి కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి హెచ్చరించారు. గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు తూర్పు గోదావరి జిల్లాలోని కడియం మండలములోని దుళ్ళ గ్రామములోని నాలుగు స్వీట్ స్టాల్స్‌ను విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దత్తసాయి స్వీట్ స్టాల్, శ్రీ వెంకటసాయి స్వీట్ స్టాల్, శ్రీ లక్ష్మి స్వీట్ స్టాల్ మరియు సిరి వైభవ స్వీట్స్ & డైరీ స్టాల్స్‌ను అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ నాలుగు స్వీట్ స్టాల్స్ యందూ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా స్వీట్స్ తయారు చేయుచున్నందున ఫుడ్ ఇన్స్పెక్టర్ వారు ఖీూూూ× చట్టం 2006 లోని సెక్షన్ 31 క్లాజ్ (1) (2) ప్రకారం ఆయా స్వీట్ స్టాల్స్ యజమానికి నోటీసులు జారీ చేశారు. దత్తసాయి స్వీట్ స్టాల్ యజమాని స్టాంప్ లేని 10 కిలోల తూకపు యంత్రాన్ని ఉపయోగిస్తుండటాన్ని లీగల్ మెట్రాలజి అధికారులు గుర్తించి,ూవీ చట్టం–2009 యొక్క బ/ం 8/25 క్రింద కేసును నమోదు చేశారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు విశ్లేషణ నిమిత్తం మైసూర్ పాక్, పామాయిల్, తొక్కుడు లడ్డు నమూనాలను సేకరించారు. ఈ నాలుగు స్వీట్ స్టాల్స్ యాజమాన్యాలకు స్వీట్ స్టాల్స్‌లో పరిశుభ్రమైన పరిస్థితులను మెరుగుపరచవలసినదిగా నోటీసులు ఫుడ్ సేఫ్టీ అధికారులు జారీచేశారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పి కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల పరిసరాలు మరియు కిచెన్లు పరిశుభ్రముగా వుంచాలని, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపధార్ధములు అందించాలని, లేనిచో సంబందిత స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ముత్యాలు నాయుడు, నాగ వెంకటరాజు, భార్గవ మహేష్ మరియు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి అధికారులు పాల్గొన్నారు.

## 40వ డివిజన్‌లో జనసేన 'జగనన్న పాపాలు'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయన ఆద్వర్యంలో గురువారం స్థానిక 33 వ డివిజన్ అల్లూరి సీతారామరాజు విగ్రహం సమీపంనందు మరియు 40వ డివిజన్ అధ్యక్షులు అడబాల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వద్ద జగనన్న పాపాలు అనే కార్యక్రమాలు జరిగాయి.

ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యాకా ధరలు పెంచడంలో ఉన్న శ్రద్ధ పాలనలో చూపించలేదనీ, ఎక్కడ చూసినా అరాచకం, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రజల ధన, మాన, ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని భయాందోళనలతో బ్రతకాల్సి వస్తోందన్నారు. ఈ అయిదు ఏళ్ళలో ఒక్క నిర్మాణాత్మకమైన పని జరిగింది ఏదన్నా ఉందా అని ప్రశ్నించారు. బతుకు భారమైపోయిందని మధ్యతరగతి వర్గాలు తమ సర్వేలో వాపోతున్నారని తెలిపారు. ఇంక ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని భరించే ఓపిక మాకు లేదని దండం పెడుతున్నారన్నారు. ఈప్రాంతాలలో జనసేనపార్టీ శ్రేణులు పర్యటిస్తూ రాబోయే ఎన్నికలలో జనసేనపార్టీ తెలుగుదేశంలకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, సిటి ఉపాధయక్షుడు అడబాల సత్యన్నారాయణ, సిటీ కార్యదర్శులు ఉదయభాస్కర్, ముత్యాల దుర్గాప్రసాద్, సమీర్, రవిశంకర్, నాయకులు శ్రీమన్నారాయణ, దారపు సతీష్, కష్మీర్, నక్కల సతీష్, అగ్రహారపు సతీష్, వంశీ, పి. మధు, అడబాల రాజేంద్ర, అడబాల బాబ్లీ, కొనగళ్ల పరశురాముడు, మేళం త్రినాథ్, సాపిరెడ్డి భాస్కర రావు, వాసిరెడ్డి సుబ్బారావు, వాసిరెడ్డి సత్య కుమార్, వారణాసి రాము, సుంకర సురేష్, మనోహర్లాల్ గుప్తా, నకిలే సతీష్, సాధనాల గంగాధర్ (రమేష్), బ్రహ్మజీ, మిరియాల హైమవతి సుజాత, మరియా, లీల, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలి

**– జిల్లా ఎస్పి శ్రీధర్**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ యస్.శ్రీధర్ అన్నారు. గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, సమస్యాత్మక గ్రామాలలో అమలా పురం సబ్ డివిజన్ ఉప్పలగుప్తం పోలీసు స్టేషన్ పరిధిలలోని చల్ల పల్లి గ్రామం, ఎస్.యానం గ్రామం, ఎన్.కొత్తపల్లి గ్రామాల యం దు, కొత్తపేట సబ్ డివిజన్ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలలో బోడిపాలెం వంతెన నుండి వాడపాలెం గ్రామం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారన్నారు. రామచంద్రాపురం సబ్ డివిజన్ అంగర పోలీ సు స్టేషన్ పరిధిలలోని వల్లూరు, కాలేరు గ్రామాలలో స్థానిక పోలీ సు లు, కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎన్ని కల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భ ంగావినియోగించుకొనుటకుప్రజలకుతాముకల్పిస్తున్నామన్నారు.

## పాదగయకు నాలుగు లక్షల మంది భక్తులు







**– పోలీసుల బందోబస్తు**
**– స్కౌట్స్ గైడ్స్ సహకారం**
**– ఇతర ఆలయాలలోనూ ప్రత్యేక అదనపు సిబ్బంది**



**కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పరమశివుడు పరవశించిపోయే రోజు, ముక్కంటి భక్తులు మురిసిపోయే పండగ మహాశివరాత్రి. శుక్రవారం మూడు గంటల నుంచి మహాశివరాత్రి కోసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ముస్తాబయింది. ముఖ్యంగా సామర్లకోట, ద్రాక్షారామ పంచారామ క్షేత్రాలు, పిఠాపురం, కోటిపల్లి. ఈ నాలుగు క్షేత్రాలకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పిఠాపురం పాదగయకు వచ్చే భక్తుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసారు. ఆ మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి, జిల్లా సహాయ కమిషనర్ పులి నారాయణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాకినాడ డి.ఎస్.పి హనుమంతరావు సిఐ,ఎస్ఐలు, మహిళా కానిస్టేబుళ్లను, అదనపు సిబ్బందిని నియమించారు. వీరు కాక స్కౌట్స్, గైడ్స్ సహకారం అందిస్తున్నారు. విఐపి ల దర్శనానికి వచ్చినప్పుడు సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఆలయంలో భక్తులు స్నానాలు చేసేందుకు కోనేరు ఉండడంతో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. భక్తులు మరీ లోపలికి వెళ్ళకుండా గ్రిల్స్ ఏర్పాటు చేసారు ఈ ఆలయ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గా పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం ఈవో, సహాయ కమిషనర్ రామమోహనరావును నియమించారు. ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తిగా ఏర్పాట్లు పరిశీలించారు. డిఎస్పీ హనుమంతరావు వారితో చర్చించారు. ఇక కోటిపల్లిలో భక్తుల సంఖ్య మరింత అధికంగా ఉంటుందని ఆమేరకు ఏర్పాట్లు చేసామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీదేవి తెలిపారు. ఇక్కడ కూడా స్వామివారి పుష్కరిణి ఉండడంతో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచడంతోపాటు భక్తులు లోపలికి వెళ్ళకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు రెండు రోజుల క్రితమే గ్రేడ్ వన్ ఈవో పదోన్నతి పొందిన శ్రీదేవి వెల్లడించారు. దాతలు భక్తుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్చకులు బాలు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు చేసేందుకు ఇతర అర్చకులను కూడా సహాయకంగా నియమించారు. ఇక ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఐదు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసినట్లు కార్యనిర్వహణాధికారి తారకేశ్వరరావు తెలిపారు. ఈ ఆలయంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా స్వయంగా దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజుపర్యవేక్షణ చేస్తున్నారు. సమాచారశాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తొలి పూజలు చేయనున్నారు. సంపర లోని ముక్తేశ్వరంలోవీక్షణ ముక్తేశ్వరస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రెండేళ్ల క్రితం ఇక్కడున్న కాలువలో మహాశివరాత్రి రోజు ఇద్దరు స్నానం చేసి మునిగి చనిపోవడంతో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, పెదపూడి ఎస్ఐ శోభన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సహకారం అందిస్తున్నారని ఈవో చీమలకొండ వెంకట రమణమూర్తి, ఆలయ మాజీ చైర్మన్‌హనుమంతుతెలిపారు ఇక కాకినాడ నగరంలోని దేవాలయం వీధిలో ఉన్న పెద్ద శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయకార్యనిర్వహణ అధికారి ఆర్.రాజేశ్వరరావు, ప్రధానార్చకులు కార్తీక్, సాయి, సిబ్బంది వరలక్ష్మి ఏర్పాట్లు పూర్తిచేశారు. భానుగుడి భానులింగేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష మంది పైగా భక్తులు వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వరిపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ వాకాడ వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఇక బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో కార్యనిర్వహణాధికారి విజయభాస్కర్ రెడ్డి, జగన్నాధపురం శివాలయంలో ఈవో వడ్డాది సత్తిబాబు, 300 సంవత్సరాల చరిత్ర గలిగిన కరప రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఈవో తిరుమల రవితేజతెల్లవారుజామున మూడు గంటలనుంచిపూజలు, అభిషేకాలు, అర్చనలు ప్రారంభమవు తాయి. ఇదే రోజు కొందరు కేదారేశ్వరుని నోము నోచుకుంటారు. ఇక ప్రతి ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజలు ప్రారంభమవుతాయని జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి వెల్లడించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 300 పైగా శైవ క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేవాదాయ, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ, మునిసిపల్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖలు సమన్వయంతో పర్యవేక్షణ చేస్తున్నాయి.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫేయిర్‌వెల్ పార్టీ

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గురువారం ఫేయిర్‌వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. హెచ్ ఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో స్కూల్ ఛైర్మెన్ సి హెచ్ వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థుల కు 7,8,9 తరగతి విద్యార్థులు పాటలు పాడుతూ డాన్స్‌లతో వీడ్కోలు పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వి వి ఎస్ ఎన్ మూర్తి, నానాజీ,తదితరఉపాధ్యాయని, ఉపాధ్యాయులు,స్కూల్ కమిటీ సభ్యులు గౌరీశంకర్, బాబీ,నాన్ టీచ్చింగ్ సిబ్బంది వున్నారు.









## పోర్టీ ఫైడ్ బియ్యంతో ప్రయోజనాలు

**– భారత ఆహార సంస్థ డిపో మేనేజర్ సుమిత్ రాజ్**

**సామర్లకోట,మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబం అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే ఫోర్ట్ ఫైడు రైస్ (బియ్యం)ను వినియోగించుకోవాలని సామర్లకోట భారత ఆహార సంస్థ గిడ్డంగుల మేనేజర్ సుమిత్ రాజ్ తదితరులు పిలుపునిచ్చారు. సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామం సచివాలయం వద్ద గురువారం ఫోర్ట్ ఫైడ్ రైస్ వినియోగంపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఐ ద్వారా పిడిఎస్ బియ్యం తో సామాన్యులకు ఈ బియ్యం ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఈ బియ్యం ఎంతో మేలు చేస్తాయన్నారు. గర్భిణీలు, బాలింతలు ఈ బియ్యంను ఎక్కువగా వినియోగించాలన్నారు. అధిక పోషక విలువలు ఉన్న ఈ బియ్యం వినియోగించడం వల్ల శిశు మరణాల రేటు మరింత తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంలో పైకి తేలుతున్న పోర్టీ ఫైడ్ రైస్ ను అవగాహన లేక చాలామంది తీసి పారేస్తున్నారని, దానిని తప్పక వినియోగించాలని బియ్యం చూపుతూ అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ఎఫ్ సి ఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వై శ్రీనివాస్ కే ఏడుకొండలు, పంచాయితీ కార్యదర్శి కర్రీ శ్రీనివాసరావు, గ్రామ నాయకులు సూర్యారావు, చల్ల కొండ, ఎఫ్సీఐ సిబ్బంది, అంగన్వాడీలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శిక్షణ ఏర్పాట్లు పరిశీలించిన ఈఆర్ఓ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఈవీఎం, వివి ప్యాట్ల పనితీరుపై ఈనెల 9వ తేదీన జరగనున్న శిక్షణ కార్యక్రమ ఏర్పాట్లను సిటీ నియోజ కవర్గ ఈఆర్ఓ, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు గురువారం పర్యవేక్షించారు. స్థానిక పిఆర్ కళాశాల ఆవరణలో సుమారు 550 మంది ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లతో ఈ శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, సదుపాయాల కల్పనను ఈఆర్ఓ పరిశీలించి సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ గుంటూరుశేఖర్, తహసిల్దార్ దొర, డిప్యూటీ తాసిల్దార్ నాయుడు తదితరులు ఉన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** వివాహిత మహిళతో కొన్నేళ్లు సహజీవనం సాగించి, ఆపై హత్య చేసిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య కేసు వివరాలను వెల్లడించారు. రంపచోడవరం మండలం మడిచర్ల గ్రామానికి చెందిన రమణబాబు అనే వ్యక్తి ఆదిలక్ష్మి అనే గర్భిణీని హత్య చేసినట్లు సిఐ వాసా వెంకటేశ్వరరావు తెలిపారు.

ఆదిలక్ష్మి భర్త గతంలో చనిపోవడంతో రమణబాబుతో గత కొన్నేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు విచారణలో తేలిందని చెప్పారు. కాగా వారిరువురి మధ్య మనస్పర్ధలు రావడంతో ఆదిలక్ష్మిని గత నెల 27న మడిచర్ల కాలువ వద్ద హత్య చేసినట్లు సిఐ తెలిపారు. రంపచోడవరం ఎస్ఐ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసారు.

# మహిళలు అన్ని రంగాలలో నిర్ణయాత్మక శక్తులుగా ఎదగాలి







**- జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, ఆర్థిక సహాయాల ఆలంబనగా మహిళలు అన్ని రంగాలలో నిర్ణయాత్మక శక్తులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా కోరారు. గురువారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం, పిసినికాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 26,98,931 మంది స్వయం సహాయ సంఘ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం నాల్గవ విడత క్రింద రూ.5,060 కోట్ల 49 లక్షల ఆర్థిక సహాయాన్ని వారి ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. ఈకార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జిల్లాకు చెందిన లబ్దిదారులతో కలిసి తిలకించారు. ముఖ్యమంత్రి ప్రసంగించి, బటన్ నొక్కిన అనంతరం వైఎస్సార్ చేయూత పథకం క్రింద నాల్గవ విడతగా జిల్లాలోని 1,01,759 మంది స్వయం సహాయ సంఘాల మహిళలకు 190 కోట్ల 80 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ చెక్కును లబ్దిదారు మహిళలకు అందజేశారు. అలాగే శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక, శారీర ధృఢత్వంతో మహిళలు ఏదైనా సాధించగలరని, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన మహిళలు కుటుంబంలోనూ, సమాజంలోనూ నిర్ణేత శక్తులుగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళా సాధికార కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని, వీటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలను వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో జిల్లా డిఆర్డిఏ, మెప్మా విభాగాలు దేశంలోనే స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 4 మహిళా మార్టులులాభాబాటలో పయనిస్తున్నాయని, అలాగే మహిళల ఆధ్వర్యంలో వస్త్ర యూనిట్ విజయపథంలో నడుస్తోందన్నారు. మహిళలను గౌరవించే సమాజాలే వికాసం పొందుతాయని, తల్లులు తమ పిల్లల్లో మహిళ పట్ల గౌరవ భావన పెంపొందించాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రసంగిస్తూ, ఆకాశంలో సగభాగమైన మహిళలు అవకాశాల్లోనూ సగభాగం అందుకోవాలని, అపుడు ప్రతి రోజూ మహిళా దినోత్సవం అవుతుందన్నారు. అణిచివేతకు లోనైన మహిళలు శతాబ్దాల పోరాటంతో నేడు ఇంటా బయటా సమానత్వాన్ని సాధించారని, అయినా ఇంకా అక్కడక్కడ వారి పట్ల బాధాకరమైన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళలు సమిష్టిగా నిలిచి సమాజాన్ని శాసించే సాధికార శక్తులు ఎదగాలని కాంక్షించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించి తమ నాయకత్వ పటిమతో వివిధ అంశాలలో స్ఫూర్తి దాయకమైన విజయాలు సాధించిన పలువురు జిల్లా స్వయం సహాయ సంఘాల మహిళల విజయగాధలను సంకలనం చేసి డిఆర్డిఏ ప్రచురించిన .. స్వయం సహాయక సంఘం మహిళలునేటి తరం మహిళా పారిశ్రామిక వేత్తలు... పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె శ్రీరమణి, మెప్మా పీడి బి. ప్రియంవద, ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జే.సత్యవతి ఇతర డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విభూది శివలింగము



**కాకినాడ,మేజర్న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని కాకినాడకు చెందిన సూక్ష్మ కళాఖండాల సృష్టికర్త ఆరిపాక రమేష్ బాబు విభూదితో అతి చిన్న శివలింగాన్ని చెక్కడమే కాకుండా రెండున్నర అంగుళాల ఎత్తులో త్రిశులము, ఒక సెంటీమీటరు పరిమాణములో ఢమరుకం తయారు చేశారు. ఈ శివలింగము ఎత్తు 2.25 అంగుళాలు, వెడల్పు 1.25 అంగుళాలు మరియు బరువు 32 గ్రాములు అని రమేష్ తెలిపారు. శ్రీవిరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కడప జిల్లాలో స్వయంగా ప్రతిష్టించిన విభూది శివలింగం రోజురోజుకు పెద్దది అవుతుండడం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విషయం ప్రజలకు గుర్తు చేశారు. సాగర మధనంలో లోకాన్ని దహించే హాలాహలం ప్రపంచాన్ని దహిస్తుంది అని సకల ప్రాణులను రక్షించడానికి మహాశివుడు ఆ హాలాహలాన్ని తన కంఠములో ఉంచుకుని ప్రపంచాన్ని రక్షించి నీలకంఠుడు అయ్యాడని, శివరాత్రి పర్వదినం సందర్భముగా ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ శివునికి అత్యంత ప్రీతి అయిన విభూదితో ఈ శివలింగాన్ని చెక్కడం జరిగింది అని రమేష్ తెలిపారు.

## మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** చట్టం సభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి అన్నారు. వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం రంపచోడవరం పిఎంఆర్సిలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహిళల అభ్యున్నతికి అనేక ప్రత్యేక చట్టాలు చేశారన్నారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళాభివృద్ధి గురించి అందరూ కృషి చేయాలని కోరారు. రంపచోడవరం ఐసిడిఎస్ సిడిపిఓ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేశారు. న్యాయవాది ఏ.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. సంస్థ డైరెక్టర్ పి.శేషారత్నం మాట్లాడుతూ మహిళా సాధికారితకు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ సభ్యులు బాలు అక్కిస మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్బాయమ్మ, ఎం.సతీష్, ఎం.పోసమ్మ, కార్యకర్త కృప, అంగన్వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు, వాలంటీర్లు, మహిళలు సుమారు 80 మంది హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు వేజ్ సంస్థ వారు హైజానిక్ పై శిక్షణ ఇచ్చారు. అలాగే సానిటరీ నాప్కిన్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ డైరెక్టర్ పి.శేషారత్నం తెలిపారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు పాల్గొని మహిళా ఉద్యమాల గురించి, ఉద్యమాల ద్వారా సాధించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వల ప్రాముఖ్యతను, ఈ దినోత్సవ నిర్వహణకుగల కారణాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. మహిళలను గౌరవించి వారు అభివృద్ధి చెందేలా తోడ్పాటు అందించాలన్నారు. సమాజంలో ఇప్పటికి మహిళలను చిన్నచూపు చూస్తూ కుటుంబానికి భారంగా భావిస్తున్నారు, సమాజంలో మహిళల పట్ల ఉన్న ఈ భావన తొలిగిపోయి స్త్రీ పురుషులు సమానం అనేభావన రావాలన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ దేవనపల్లి శశికళ మాట్లాడుతూ ఆడపిల్లలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్స్ మాయలో పడిపోయి తమ విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు కనుక టెక్నాలజీ వాడుక విషయంలో స్వీయ నియంత్రణ ఉండాలన్నారు. పురుషులు స్త్రీలను ఇబ్బందికి గురిచేసే కార్యకలాపాలకు దూరంగా ఉండి స్త్రీలను గౌరవించాలన్నారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ శశికలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళల్లో జరుగుతున్న అరాచకాలను నాటిక రూపంలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్. నాగేశ్వరావు, డా.వై.పద్మ, ఎస్.అప్పనమ్మ, జి.హారతి, కె.శకుంతల, కె.శ్రీదేవి, సిహెచ్.రాజ బాబు, కె.శ్రీలక్ష్మి, ఆర్. మౌనిక, జి.సాయికుమార్, పి.ఏడుకొండలు, పి.అలివేలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలొస్తున్నాయని వైకాపా మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అబద్దాలు చెప్పి, మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళు ఏమీచేయకుండా ఉండి ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అధికార వైకాపా తీరుపై ముత్తా శశిధర్ మండిపడ్డారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో కుందూరు పద్మా వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం 25వ డివిజన్ పప్పులమిల్లు ప్రాంతంలో మనకాకినాడలోనే కావాలి మన నివాసానికి ఇల్లు అందుకు జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్దమే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ గత పదిరోజులుగా స్థానిక ఎం.ఎల్.ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి బస్సులు వేసి కొంతమంది పేదలని & పట్టాలిచ్చామని గొప్పగా చెపుతున్నారనీ, ఆ ఇచ్చిన పట్టాల్లో ఉండే అవకాశం ఉందా దానికి రోడ్లు ఉన్నాయా డిసెంబరు 2025కి ఇళ్ళు కడతామని చెపుతున్నారనీ అప్పుడు ఉండబోయే ముఖ్యమంత్రి ఎవరు, అప్పటికి ఉండే ఎం.ఎల్.ఏ ఎవరు, మీ పదవీ కాలం ఇంకొక్క ఇరవై రోజులు కాదా అబద్దాలు చెప్పి, మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇన్నాళ్ళు ఏమీచేయకుండా ఉండి ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఈపాటికి ఇళ్ళు కట్టి పేదలకి అందచేసేవారనీ ఇలా చేయరన్నారు. కాకినాడలో ఉన్నవారికి కాకినాడలో ఇవ్వకుండా ఎక్కడో వేరే గ్రామంలో ఇవ్వడం దారుణం అన్నారు, కాకినాడ ప్రజలకు కాకినాడలోనే ఇళ్ళు కావాలి అది వారి హక్కు అనీ దానికోసం వీరితరుపున జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీలు సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు పద్మ, గోవిందు, సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దు విజయ్, నీలం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి.రత్నకుమారిలు వేదికనలంకరించారు. ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలకగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించారు.

ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ యూనివర్శిటీలో మహిళలకు పురుషులతో సమానంగా ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. సానుకూల దృక్పధాన్ని అలవర్చుకునేందుకు మహిళలను అనుసరించాలని, ఎటువంటి పరిస్థితులలోనైనా అవరోధాలను అధిగమించేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తారన్నారు. ఫిలిప్పీన్స్ దేశ జనాభాలోని అధిక శాతం మహిళలు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని మహిళలు, విద్యార్థినులు సమాజంలో ముందడుగు వేయాలన్నారు. మన దేశంలోని ఐటి రంగంలో మహిళలు అధికంగా తమ విధులు నిర్వర్తించడం అభినందనీయమన్నారు.

రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, తద్వారా మహిళలు నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా ఉంటారన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలోని మహిళలకు ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవనం సాగించేందుకు తోడ్పాటునందించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్టియుకెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ప్రతీ ఆరు నెలలకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. మహిళల హక్కుల సాధన, సాధికారత సమాన అవకాశాలను ప్రోత్సహించేందుకు మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ సమాజం లేదని, అన్ని రంగాల్లోను మహిళల ప్రాతినిధ్యం పెరగడం ప్రశంసనీయమన్నారు. మహిళలు లక్ష్యాలను నిర్దేశించుకుని మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం జెఎన్టియుకెలో సేవలందిస్తున్న మహిళా అధ్యాపకులను ఉపకులపతి, అతిథులు సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా అధ్యాపకులకు, సిబ్బందికి నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, మహిళా ఉద్యోగినులు మరియు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణాహుతితో ముగించిన కోటి పార్థీవలింగ మహా రుద్రాభిషేకం

**- ముగింపు కార్యక్రమానికి హాజరైన శ్రీ శృంగేరి జగద్గురు కృప పోషిత తుని తపోవన శ్రీ మఠాధిపతులు పూజ్యశ్రీ జగద్గురు పరమహంస శ్రీ సద్గురు సచిదానంద సరస్వతి మహాస్వామి**
**- ఏలేరు నదిలో కోటి పార్థివలింగాల నిమజ్జనం**
**- కోటి పార్థివలింగాలను దర్శించుకున్న పెద్దాపురం శాసనసభ్యులు మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం నందు జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు ఆధ్వర్యంలో కోటిపార్థీవలింగ మహా రుద్రాభిషేకం ఫిబ్రవరి 26వ తేదీ నుండి మార్చి 7వ తేదీ వరకు 11 రోజులపాటు నిర్వహించి గురువారం ఉదయం 8:30 కు పూర్ణాహుతి కార్యక్రమంతో కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం ముగించారు. ఈ ముగింపు కార్యక్రమానికి హాజరైన శ్రీ శృంగేరి జగద్గురు కృప పోషిత తుని తపోవన శ్రీ మఠాధిపతులు పూజ్యశ్రీ జగద్గురు పరమహంస శ్రీ సద్గురు సచిదానంద సరస్వతి మహాస్వామి హాజరై పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని కోటిలింగాలను దర్శించుకున్నారు. అనంతరం 11 రోజులుగా మహా రుద్రాభిషేకం అందుకున్న కోటి పార్థివలింగాలను భక్తుల స్వహస్తాలతో ఏలేరు నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని కోటిలింగాలను దర్శించుకున్నారు. చిన్నారులు భరతనాట్యంతో భక్తులను అలరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఇంతటి గొప్ప మహా యజ్ఞం చేయడం చాలా కష్టతరమైన పని అని ఆ శివుడి సంకల్పంతో జ్యోతుల నెహ్రూ కుటుంబం శృంగేరి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో నిర్విఘ్నంగా నిర్వహించి ఈరోజు పూర్ణాహుతితో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని ఈ లింగాలను ఏలేరు నదిలో నిమజ్జనం చేసి ఒక గొప్ప క్షేత్రంగా ఈ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం విరాజిల్లుతుందని స్వామీజీ అన్నారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూజగద్గురు పరమహంస శ్రీ సద్గురు సచిదానంద సరస్వతి మహాస్వామి ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఆ శివుడు పుట్టినటువంటి మహాశివరాత్రి రోజున వీరు కూడా పుట్టడం ముందుగా వీరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీస్సులు ఇమ్మని కోరుతున్నానని అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం మా గురువర్యులు శృంగేరి పీఠాధిపతులు దివ్య ఆశీస్సులతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని అన్నారు. వేలాదిగా వచ్చిన భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, దాసరి తమ్మన్న దొర, తుమ్మల బాబు, ఆకుల రామకృష్ణ, కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, అడబాల భాస్కరరావు, కుంచే రాజా, అడబాల రామాంజనేయులు, జీను మణిబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకవిల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, పైడిపాల సూరిబాబు, జంపన రవి వర్మ, వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

## సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి



**- సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్**

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** త్వరలో జరగు సార్వత్రిక ఎన్నికలు రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని రాజమండ్రి సౌత్ జోన్ డిఎస్పి ఎం అంబికా ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కడియం దేవి సెంటర్ నుండి గిరజాల కళ్యాణమండపం, మేకలదిబ్బ, రాజావీధి మీదుగా కడియపుసావరం వరకు కడియం సిఐ బి తులసిధర్, ఎస్సై టి కృష్ణ సాయి ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి అంబికా ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకు కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల, అసాంఘిక చర్యలకు పాల్పడే వారి సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు.

## 16వ ఏపీ బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రారంభోత్సవ చేయడం జరిగింది

**- మంత్రి వేణుగోపాల్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆర్థికంగా వెనుగుబడిన బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా ను, ప్రోత్సాహాన్ని అందించే దిశగా సీఎం జగన్ మోహన్ రెడ్డి బ్రాహ్మణులను ఈ బీసీ నేస్తంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. గురువారం స్థానిక తిలక్ రోడ్డులో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ' 16వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి వేణు గోపాలకృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యయనం చేశారని పేర్కొన్నారు. బ్రాహ్మణ సమాజానికి ఈ క్రెడిట్ సొసైటీ ఒక భరోసాను ఒక ఆర్థిక భద్రతను అందిస్తుందన్నారు. బ్రాహ్మణ సమాజంలో ఉన్న కొంతమంది ధనవంతులు ఈ క్రెడిట్ సొసైటీలో క్రెడిట్ చేయడం వల్ల బ్రాహ్మణ సమాజానికి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని పేర్కొన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధంగా ఈ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కొనసాగు తున్నందున తప్పకుండా ఈ బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు కృషి చేయాలన్నారు. ఈ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ వివిధ పథకాల ద్వారా అందజేసే రుణాలను తీసుకుని, మళ్ళీ తిరిగి చెల్లించడం ద్వారా అటు రుణ గ్రహీత, ఇటు కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ కూడా మరింత ఆర్థిక ప్రగతి సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు అనుబంధంగా ఉంది కాబట్టి బ్రాహ్మణులు విరివిగా డిపాజిట్లు చేస్తే మూల నిధి పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాజమండ్రి నగరంలోని బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అంచలంచెలుగా దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు, ఏపీ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఛైర్మన్ వీఏఆర్కే ప్రసాద్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
8 మార్చి 2024




# వై.భానుశ్రీకి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వై.భానుశ్రీ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ అండ్ పెర్ఫర్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ నోవల్ అల్గోరిథమ్స్ ఫర్ స్పీచ్ ఎమోషన్ రికగ్నిషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది.

ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలో లభించినది. వై.భానుశ్రీ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా. ఎస్.శ్రీనివాస కుమార్ మరియు తమిళనాడు రాష్ట్రం శ్రీవిల్లి పుత్తూర్‌లోని కలశలింగం అకాడమీ ఆఫ్ రీసెర్చ్ & ఎడ్యుకేషన్ సిఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఏ.కోటేశ్వరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# క్రీడల మీద దృష్టి పెడితే చెడు వ్యసనాలకు దూరంగా ఉండొచ్చు



**- డొంకరాయి ఎస్సై శివకుమార్**

**చింతూరు, మేజర్ న్యూస్ :** బొడ్డగండి గ్రామపంచాయతీ పరిధిలోని గంగవాడ, శాంతినగర్ గ్రామాల్లో డొంకరాయి ఎస్సై శివకుమార్ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి పెడితే చెడు అలవాట్లకు దూరంగా ఉండొచ్చని తెలిపారు. గంజాయి సాగు చేయటం, అమ్మడం, కొనడం, రవాణా చేయడం నేరమని తెలిపారు, చెడు మార్గాల్లో సంపాదించిన సంపద కూడా నిలవదని, కష్టపడి సంపాదించిన సంపద మాత్రమే మన భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని తెలిపారు.




# ఓర్వ లేకే దాడులు

**- అర్ధరాత్రి స్టాఫ్‌ని లేపి ఇంటరాగేషనా ?**
**- ప్రజల్లో జనసేనకు పెరుగుతున్న ఆదరణతో అధికార పార్టీలో గుబులు**
**- బెదిరింపులకు తగ్గేదే లేదన్న ముత్తా శశిధర్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ప్రధాన కార్యాలయమైన మంగళగిరి ఆఫీసు మరియు స్టాఫ్ క్వార్టర్స్ కి రాష్ట్ర పోలీసులు వెళ్ళి హడావిడిని సృష్టించడం జరిగిందనీ అర్ధరాత్రి 12 గం.కు నిద్రిస్తున్న స్టాఫ్‌ని లేపి ఇంటరాగేషన్ పేరుతో వేధించడాన్ని జనసేనపార్టీ తరుపున తాము ఖండిస్తున్నామని కాకినాడ సిటీ ఇంచార్జ్ మరియు పి.ఏ.సి సభ్యులు ముత్తా శశిధర్ తెలిపారు. గురువారం కాకినాడ సిటిలో జనసేన పార్టీకార్యాలయంలోముత్తాశశిధర్‌ఆధ్వర్యంలో పత్రికావిలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ మొన్నరాత్రిజనసేన పార్టీ ప్రధాన కార్యాలయమైన మంగళగిరి ఆఫీసు మరియు స్టాఫ్ క్వార్టర్స్ కి రాష్ట్ర పోలీసులు వెళ్ళి హడావిడిని సృష్టించడం జరిగిందనీ అర్ధరాత్రి 12 గం.కు నిద్రిస్తున్న స్టాఫ్‌ని లేపిఇంటరాగేషన్ పేరుతో వేధించడాన్నిజనసేనపార్టీతరుపున తాము ఖండిస్తున్నామన్నారు.అసలు అదేమైనా అసాంఘికశక్తులు ఉండే ప్రదేశమా కేవలం మా పార్టీ అధ్యక్ష్యులుకి అందుబాటులో ఉండి తమసేవలు నిరంతరం అందచేయడానికి కేటాయించిన వసతి సముదాయమనీ తెలిసికూడా ఇలా దాడిచేయడం చూస్తుంటే ప్రజల్లో జనసేనపార్టీ పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి సహించలేక ఇలా చేస్తున్నారని ప్రజలకు అర్థమవుతోందన్నారు. ఆనాడు అర్ధరాత్రి పవన్ కళ్యాణ్‌ని రాష్ట్రంలోకి రానివ్వకూడదన్న ఉద్దేశంతో ఆపితే ఆ ప్రదేశానికి ఎన్ని నిమిషాల్లో జనసైనికులు చేరుకున్నారో ఒక్కసారి గుర్తుచేసుకోమన్నారు. జనసేన శ్రేణులని భయభ్రాంతులకి గురిచేస్తే పార్టీ నిర్వీర్యం అవుతుందన్న భ్రమలో ఉన్నారనీ కానీ ఇలాంటి చర్యలవల్ల ప్రజలలో వీళ్ళు అభాసుపాలవ్వడం తప్ప జనసైనికులు ఆగేదేలేదని నొక్కివక్కాణించారు. అలాగే జనసేనని ఆపాలని చెప్పి ఎలక్షన్ కమీషన్‌తో సంబంధం లేకుండా ఎలక్షన్ ఆఫీసర్లని వీళ్ళే వేసేసుకుంటున్నారని, ఇదే విషయంపై పిఠాపురంలో చేసినదానిపై తమ పార్టీ ఎలక్షన్ కమీషన్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం ఏర్పరిచి మళ్ళీ ఎన్నికలలో నెగ్గి వాళ్ళ పాలన తెచ్చుకోవాలన్నది వీళ్ళ ఆలోచన అనీ ఇది వీళ్ళకి అలవాటే అని, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హైదరాబాదులో ఓల్డ్ సిటీలో ఘర్షణలు సాకుగా చూపెట్టి ముఖ్యమంత్రి అవ్వాలన్న ప్రయత్నాలు ఎవరుచేసారో ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పుడు అదేరీతిలోఇక్కడఅమలుచేసేకార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. కాకినాడలో డ్రగ్స్ విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతుంటే పోలీసులు రైడ్ చేసారా అని అడిగారు. డ్రగ్స్ రాజధానిగా కాకినాడని చేసారు, కాకినాడలో యువతని నిర్వీర్యం చేసారు, మరి ఇక్కడ ఎక్కడా చేయని చర్యలు అక్కడెక్కడో చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వచ్చే కొద్ది రోజుల తరువాత జనసేనపార్టీ తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందనీ, అధికారులు కూడా ఒకటి గుర్తించుకోవాలని కుర్చీ అన్నది శాశ్వతం కాదనీ మీరు కూడా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై ఈ ఉద్యోగాలు చేపట్టారనీ మీరు ప్రజలకి సేవ చేయాలనీ ప్రభుత్వానికి కాదని హితవుపలికారు. కాకినాడలో కూడా గత కొంత కాలంగా తాము ప్రజలను చైతన్యపరుస్తూ మేము సిద్ధం అనే కార్యకరమం, జగనన్న పాపాలు అనే కార్యక్రమాలు చేస్తుంటే ప్రజలు ఆదరిస్తూ తమ మద్దతుని తెలియచేస్తున్నారన్నారు. మొన్న మంగళగిరిలో మా జనసైనికులందరికీ బూత్ స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగిందనీ, తాడేపల్లిగూడెం సభకి ఉరికే ఉత్సాహంతో తమ జనసైనికులు పాల్గొన్నారనీ కాకినాడలో జనసేనపార్టీ బలంగా ఉందనీ, ఇక్కడే కాదు గోదావరి జిల్లాలే కాకుండా రాష్ట్రంలో కూడా చాలా బలంగా ఉందనీ అతికొద్దిరోజులలో పవన్ కళ్యాణ్‌ని గెలిపించుకోడమే కాదు ఆయన నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేసుకుంటామని తెలియచేసారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, జిల్లా శెక్రటరీ అట్ల సత్యన్నారాయణ, ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, నాయకులు శ్రీమన్నారాయణ, మనోహర్ లాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంది**
**- డాక్టర్ అడ్డాల సత్యనారాయణ**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఉమెన్స్ డెంటల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సును ఊహించలేం. సృష్టికి మూలం మగువ. ఆకాశంలో సగం, అవనిలో సగం మహిళ.. కాస్త ప్రోత్సహిస్తే అవకాశాలలోనూ సగం.. అంతకు మించి అని నిరూపించే స్థితికి వచ్చింది నేటి మహిళ. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో,అక్కడ దేవతలు నివసిస్తారు అని అన్నారు. భారత దేశంలో స్త్రీలకు ప్రత్యేక స్థానం ఉందని, అన్నిచోట్ల నారీశక్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని అన్నారు. సాంకేతికంగా మానసికంగా దృఢంగా ఉన్న స్త్రీ శారీరకంగా కూడా దృఢంగా ఉండాలనే ఉద్దేశం తో విద్యార్థులకు " మహిళల ఆత్మ రక్షణ కై తీసుకోవాల్సిన జాగ్రత్తలు" అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐడిఎ సి డి హెచ్ కన్వీనర్, శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ అధినేత, దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" దేశ ప్రగతి మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని ,. అన్ని రంగాలలో స్త్రీలు రాణించాలని, శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గృహిణి ఆరోగ్యంగా ఉంటే ఆ గృహం ఆనందంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకేతర సిబ్బందికి ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తరపున మల్టీ విటమిన్ కేల్షియమ్ సిరప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన టైక్వాండో ట్రైనర్ నాగదేవి బిరుద మహిళా విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను నేర్పించారు. సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ స్త్రీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్-ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ , క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, దివాకర రావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బోడసకుర్రు గ్రామాన్ని దత్తత గ్రామంగా ప్రకటించాలి

**- ఓఎన్జీసీ టెర్మినల్ వద్ద నిరసన**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** బోడసకుర్రు గ్రామాన్ని దత్తత గ్రామంగా ప్రకటించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు అధ్వర్యంలో గ్రామప్రజలు ఓఎన్జీసీ టెర్మినల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బోడసకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో దేవర్లంక ఏరియా నందు నిక్షేపాలను వెలికితీస్తూ ఓఎన్జీసీ మరియు గెయిల్ సంస్థలు వారి యొక్క కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారని, గ్రామం నుండి కోట్లాది రూపాయల వ్యాపార లాభదేవీలు చేసుకుంటున్నారని, కానీ గ్రామానికి మరియు ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు అయిన విద్యా, వైద్యం, త్రాగునీరు ఏర్పాటు, రోడ్లు, డ్రైన్స్, వీధి దీపాలు వంటి సదుపాయాలను కూడా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోడసకుర్రు గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామానికి అవసరమైన కనీస అవసరాలను కల్పించవలసిందిగా కోరారు. ఈ విషయమై గ్రామసభ నందు గ్రామప్రజల ద్వారా ఓఎన్జీసీ బోడసకుర్రు గ్రామాన్ని దత్తత తీసుకోవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు మత్స్యకార ప్రాంతాలలో తుఫాను షెల్టర్లను నిర్మించాలని, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, స్వయం ఉపాధి కొరకు వారికి చేయూతను అందించాలని, ఓఎన్జీసీ ప్లాంటులో స్థానికేతరుల ప్రాధాన్యతను తగ్గించి, స్థానిక గ్రామస్థులకు అవకాశాలు కల్పించాలని, లింకు రోడ్లు నిర్మించేందుకు నిధులను మంజూరు చేయాలని, వేసవి కాలం సమయాలలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు వాటర్ టాంకర్ ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలతో కలిపి ధర్నా నిర్వహించి ఓఎన్జీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతా శ్రీనివాస్, అడపా వెంకటేశ్వరరావు, అరవా చంటి, చింతా రంగ ప్రసాద్, ముత్యాల బాబీ, అయిల నాగేశ్వరం రావు, మేకల ఈశ్వరరావు,రోళ్ళ అంజిబాబు,కొప్పాడి దుర్గారావు, కారాడి లక్ష్మణరావు, మోసుగంటి దుర్గారావు,బస్వాని వెంకటేశ్వర రావు, చింతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల సర్వే వేగవంతం చేయండి - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో గల అన్ని పరిశ్రమలు, షాప్స్ సర్వే ప్రత్యేక యాప్ ద్వారా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 3000 పైగా సర్వే చేయాల్సి ఉన్నందున అలసత్వం వహించరాదని, ఈ సర్వే ద్వారా ప్రణాళికలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయి అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ భగత్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష పత్రి పూజా మహొత్సవం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం లక్ష పత్రి పూజ మహొత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము పంచామృత మండపారాధన, కుంభ ఆవాహన న్యాసార్చన మహాస్నపనము, అభిషేకము, అగ్ని మధనము, అగ్ని ప్రతిష్టాపన, లక్ష తులసిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, క్షీర తర్పణము, ప్రధాన హొమములు మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, వేదాశీర్వచనము, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏర్పాట్లను చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు.

# విపత్తు నియంత్రణలో సంసిద్ధతను పెంపొందించేందుకు మాక్ డ్రిల్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** పరిశ్రమలలో రసాయనిక ప్రమాదాలు ఎదురైనపుడు విపత్తు నియంత్రణలో తక్షణ స్పందన, సంసిద్దతలను యంత్రాంగంలో పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర , జిల్లా విపత్తుల నియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో గురువారం జిల్లాలో రెండు పరిశ్రమలలో మాక్ డ్రిల్ నిర్వహించామని డిప్యూటీ ఛీఫ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డి.రాధాకృష్ణ తెలియజేశారు. ఈమేరకు మాక్ డ్రిల్ అనంతరం వివరాలను ఆయన విపత్తు నియంత్రణ బృందంలోని శాఖల అధికారులతో కలిసి పనసపాడులోని దేవీ ఫిషరీస్ సమీపంలోని ఫంక్షన్ హాలు లో మీడియాకు వివరించారు. కాకినాడ గ్రామీణ మండలం, తమ్మవరం గ్రామంలోని ఎన్.సి.ఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మోటార్ స్పిరిట్ ఓవర్ ఫ్లో విపత్తు నియంత్రణ, సామర్లకోట మండలం, పనసపాడులో గల దేవీ ఫిషరీస్ లిమిటెడ్ పరిశ్రమలో అమ్మోనియా వాయువు లీకేజి విపత్తు నియంత్రణ అంశాలపై మాక్ డ్రిల్ కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ శాఖలు, పరిశ్రమల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. జిల్లాలో అమ్మోనియా, మోటారు స్పిరిట్ వినియోగించే పరిశ్రమలు అధికంగా ఉన్నందున ఈ పరిశ్రమలలో మాక్ డ్రిల్ కు ఎంచుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి రసాయనాలు వాడే పరిశ్రమలలో విపత్తులు ఎదురైన సందర్భాలలో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటైన నియంత్రణ బృందం సంసిద్ధ, సమర్థతల పరిశీలనకోసం ఈ విన్యాసాలు నిర్వహించామన్నారు. మాక్ డ్రిల్ లో గమనించిన అంశాల ఆధారంగా విపత్తు నియంత్రణ సంసిద్ధతను, యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇటువంటి విపత్తుల సమయంలో ఏవిధంగా స్పందిచాలనే అంశాలపై పరిసర ఆవాసాల ప్రజలకు అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. మాక్ డ్రిల్ లో రెవెన్యూ, ఫైర్, వైద్య ఆరోగ్య, రవాణా, ఎస్డిఆర్ఎఫ్, మున్సిపల్, కాలుష్యనియంత్రణ, ఫాక్టరీస్, సమాచార శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని ఆయా శాఖల సంసిద్ధతను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కట్టా సాంబయ్య, సామర్లకోట తహశిల్దారు ఎ.డి.శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి సురేంద్ర ఆనంద్, డియంహెచ్ఓ డా. జె.నరశింహనాయక్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎన్.సందీప్, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు నిరసన



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్లలో పోలీసులు దౌర్జన్యంగా ప్రవేశించి దుర్భాషలాడి అక్రమంగా సోదాలు నిర్వహించిన పోలీసు నిరంకుశ చర్యలకు నిరసనగా అమలాపురం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ జనసేనపార్టీ కార్యాలయం నుండి స్థానిక గడియార స్తంభం సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా ఐదు సంవత్సరాలు మాత్రమే అధికారంలో ఉంటుందని, ప్రభుత్వాధికారులైనా, పోలీస్ అధికారులైనా 60 సంవత్సరాలు సర్వీస్‌లో ఉంటారని, ఈరోజు వైసిపి ప్రభుత్వం ఉంటే రేపు రాబోయేది తెలుగుదేశం జనసేన పార్టీ ప్రభుత్వం అని ప్రభుత్వ అధికారులు, పోలీసు వ్యవస్థ గుర్తెరిగి విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో తీవ్రమైన చర్యలు ఉంటాయని రాజబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 'శివరాత్రి' ఉత్సవాలకు శివాలయాలు ముస్తాబు

**- ఏర్పాట్లు చేస్తున్న కమిటీలు, అధికారులు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి ఉత్సవాలకు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని శివాలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈనెల 8వ తేదీ నుండి ఐదు రోజులపాటు తిరునాళ్ళు నిర్వహించేందుకు పలు శివాలయాలు వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రంప గ్రామంలోని 12వ శతాబ్దం కాలంలో రంప రాజులు నిర్మించిన శ్రీ భ్రమాంభికా సమేత మల్లిఖార్జునస్వామివారి పురాతన శివాలయం ఈ ప్రాంతంలో పేరు గాంచింది. అప్పట్లో నాగ వంశీయులు అయిన రంప రాజులు రంపలో ఒక పురాతన శివాలయం, అక్కడికి సమీపంలోని కొండపై జలపాతం పక్కనే మరో ఆలయం నిర్మించారు. సర్వ దోషాలు హరించే దివ్య క్షేత్రంగా రంప శివాలయాలు ఖ్యాతి గాంచాయి. మహాశివరాత్రి నాటినుండి ఐదు రోజులు పాటు తీరునాళ్ల నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. రంప పరిసర ప్రాంతాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు.

కాగా ఉత్సవమూర్తులను రంప పురాతన దేవాలయానికి పోలీసు, రెవెన్యూ అధికారులు పోలీస్ లాంచనాలతో గురువారం సాయంత్రం రంపచోడవరం పోలీస్ స్టేషన్ నుండి శోభాయాత్రగా తీసుకువెళ్లారు. ఆలయ అర్చకులు గొడవర్తి ప్రసన్నకుమార్‌శర్మ భక్త మండలి సభ్యులతో కలసి ఈ కార్యక్రమానికి సిద్ధం చేయడం జరిగింది. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో రంపచోడవరం పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు స్థానిక రంపచోడవరం పోలీస్ స్టేషన్ దగ్గర ఆంజనేయ స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. రంప లో మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు అన్నదానం, మంచినీరు, ప్రసాదాలు భక్తులు సౌజన్యంతో ఏర్పాటు చేశారు.

మహా శివరాత్రినాడు స్వామివారి కళ్యాణం రంపలో నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రంపచోడవరంలో..అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం శివాలయం వీధి చివర నిత్యం ప్రవహించే సీతపల్లి సెలయేరు ఒడ్డున ప్రసాంతమైన, ఆహ్లాదకరమైన ప్రాంగణంలో, పూర్వం (1961) నుండి నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ ఉమారామలింగేశ్వర స్వామివారి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఐదు రోజులు వైభవంగా కన్నుల పండుగగా జరుగుతాయి. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి శాస్త్రోతంగా పంచామృతాలతో, పళ్ళ రసాలతో విశేష అభిషేకాలు, విశిష్ట పూజలు ప్రారంభం అవుతాయి. సాయిబాబా మందిరంలో..మహాశివరాత్రి సందర్భంగా రంపచోడవరం శ్రీ సాయిబాబా మందిరంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు మహన్యాస రుద్రాభిషేకము జరుగుతుందని ఆలయ పూజారి అద్దంకి వెంకటేశ్వరరావు తెలిపారు. అభిషేకానికి కావాల్సిన పంచామృతాలు, పళ్ళ రసాలు భక్తులు తీసుకుని రావచ్చునని, లేకపోయినా భక్తులు అభిషేకానికి రావలసిందిగా ఆయన కోరారు. కాగా అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు 1,108 ప్రమిదలతో సహస్ర లింగార్చన కార్యక్రమం జరుగుతుందని, దీపాలు వెలిగించేందుకు రావాల్సిందిగా ఆహ్వానించారు.ఏజెన్సీ ప్రాంతంలో గురమంద, మద్దివీడుతో పాటు అనేక గ్రామాల్లో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు.

## వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, కలెక్టర్ కార్యాలయము నందు ఎపి జె.ఎ.సి., అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినదని మహిళా విభాగం ఛైర్మన్ చల్లా సంధ్యారాణి (రెవెన్యూ ) ఒక ప్రకటనలో తెలియచేశారు. ముందుగా కలక్టర్ వారి కార్యాలయములో మరియు అన్ని ప్రభుత్వ శాఖల నుండి హాజరైన మహిళా ఉద్యోగినులకు గేమ్స్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. తదుపరి కలక్టర్ డా.కృతికా శుక్లా, జాయింట్ కలక్టర్ ప్రవీణ్ ఆదిత్య, డి.ఆర్.డి.ఎ. పిడి శ్రీరమణి ఈ వేడుకలకు హాజరై మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ, మహిళలు తమ కుటుంబ భాద్యతలు మరియు ఉద్యోగ భాద్యతలు నిర్వహించే క్రమంలో వారి ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తూ మహిళా ఉద్యోగినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటానని తెలియచేసారు. తదుపరి ఇండోర్ గేమ్స్ నందు ప్రతిభ కనపర్చిన ఉద్యోగినులకు, నృత్య ప్రదర్శన చేసిన ఉద్యోగినులకు బహుమతులను అందచేశారు. అనంతరం ఎ.పి జె.ఎ.సి, అమరావతి మహిళా విభాగం ఛైర్మన్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగిని ఇంట్లో భాద్యతలతో బాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఒత్తిడికి గురి అవుతున్నారని, కార్యాలయ పనివేళలలో వెసులుబాటు కల్పించాలని, మహిళా ఉద్యోగినులు కూడా మగవారితో ధీటుగా వారి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ మరింత పురోగతి సాధించాలని అభిలాష వ్యక్తం చేశారు. అత్యంత ఉత్సాహంగా, వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక నిర్వహణకు సహకరించిన కో- ఛైర్మన్ రమ్య , జనరల్ సెక్రటరీ శిరీష (ఆర్.టి.సి), దీపిక తదితరులకు కృతజ్ఞతలు, అందరు మహిళా ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు.

## పప్పు దినుసులతో శివ భక్తిని చాటుకున్న సతీష్



**అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి**లోని శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో మహాశివరాత్రి పురస్కరించుకొని వేద పండితులు రెడ్డి సురేష్ శర్మ నివాసంలో ఆయన సోదరుడు సనాతన ధర్మ పరిరక్షణ సమితి కార్యదర్శి రెడ్డి సతీష్ మన వంటింట్లో ఉపయోగించే పప్పు దినుసులతో ఏకాదశ(11) శివలింగ ఆకృతులను ప్రత్యేక అలంకరణలతో రూపొందించి శివుడు పై తనకున్న భక్తిని చాటుకున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా వివిధ వస్తువులు ఉపయోగించి ఈ శివలింగ ఆకృతులను రూపొందిస్తున్నట్టు ఈ శివలింగాలను భక్తులు దర్శించుకునేలా ఏర్పాటు చేసినట్లు రెడ్డి సతీష్ తెలిపారు.

# భక్తులు అప్రమత్తంగా వుంటూ నిబంధనలు పాటించాలి -ఎస్ఐ రఘునాదరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్డంగి భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులు నిబంధనలు పాటిస్తూ స్నానఘటానికి వెళ్ళేటప్పుడు అప్రమతంగా ఉండాలని జడ్డంగి ఎస్ ఐ రఘునాథరావు అన్నారు.గురువారం ఆయనశివాలయం వద్దకు వెళ్లి ఏర్పాట్లనుపరిశీలించారు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూ జడ్డంగి శివాలయం కి వచ్చే భక్తులు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే మోటర్ సైకిల్స్, కార్లు, ఆటోలు తదితరవాహనాలు పార్కింగ్ చేయాలని, మద్యం సేవించి ఆలయ పరిసర ప్రాంతాల్లో శాంతి భద్రతలు కి విఘాతం కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మహిళలు పట్ల, భక్తులు పట్ల ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించిన, ఈవిటిజింగ్ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ ఐ. హెచ్చరించారు.స్నాన ఘట్టాలు దగ్గర భక్తులు తగు జాగ్రత్తలు తీసుకొని స్నానముచేయాలని, ప్రశాంతవాతావరణంలో స్వామివారిని దర్శించుకొని భక్తులు క్షేమంగాకుటుంబసభ్యులతో ఇంటికి వెళ్లాలని అయన విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ట్రై శిక్షణ



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్, ఎం.సి.సి, వీడియో వ్యువింగ్ టీమ్స్, అకౌంటింగ్ టీమ్స్ కు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ట్రై శిక్షణ కార్యమము నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ మాట్లడుతూ, రానున్న ఎన్నికల్లో వివిధ బాధ్యతలను కేటాయించిన అధికారులు, సిబ్బంది నిబద్దత కలిగి, జవాబు దారి తనం తో నిర్వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం, వాటి కి సంబందించి ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవలసి ఉంటుందన్నారు. ఆయా బృందాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు విషయంలో ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కాతేరులో తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా రు.53.10 లక్షలతో

# నిర్మించిన రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం

**- రు.4 కోట్ల రూపాయలతో చేపట్టినున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వేణుగోపాలకృష్ణ**

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ :** సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాజమండ్రి రూరల్‌నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని జల ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి రూరల్ మండలం కొంతమూరు, కాతేరు, తోర్రేడు, వేంకటనగరం గ్రామా ల్లో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి రు.4 కోట్ల రూపాయలతో నిర్మించనున్న పలు అంతర్గత రహదారులు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా సీఎం జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ప్రజావసరాలు తీర్చేందుకు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసిఅర్హులైన లబ్ధిదారుల కు నేరుగా వారి ఖాతాలకే డిబిటి ద్వారా ఆయా పథకాల ప్రయోజనాన్ని అందించారన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో గుర్తించినపనులను ప్రాధాన్యత క్రమంలో చేస్తున్నమన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నేడు కొంతమూరు, కాతేరు, తోరేడు, వేంకటనగరం గ్రామాల్లో రు.4 కోట్ల రూపాయలతో పలు అంతర్గత రహదారులు, డ్రైన్లను నిర్మాణ పనులను శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

- స్వచ్ఛత మన బాధ్యత..గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని మెరుగైన శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందుకు ప్రజలు అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటిలోని చెత్తనుఎక్కడపడితే అక్కడలేకుండానిర్దేశించినప్రదేశాల్లో,పంచాయితీసిబ్బందికి మాత్రమే



అందిస్తూ గ్రామప్రజలుకాలుష్య రహితానికి సహకరిస్తున్నారన్నారు. సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఆ మేరకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఎన్నికైన గత పాలకులు ఈ ప్రాంతం అభివృద్ధికి మాత్రం పట్టించుకోలేదన్నారు.

తాను ఈ ప్రాంతం కోఆర్డినేటర్ నియమింపబడిన నెల15రోజుల్లోనే కోట్లాది రూపాయలతో కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని పనులు త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కొంతమూరు గ్రామంలో రు.155 లక్షలతో 31 పనులను, కాతేరులో రు.50 లక్షలతో 10 పనులను, వెంకటనగరంలో రు. 24 లక్షలతో 7 పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ద్వారా కొంతమూరు గ్రామంలో రు.45 లక్షలతో 9 పనులను, కాతేరులో రు.50 లక్షలతో 11 పనులను, తొర్రేడు గ్రామంలో రు.50. లక్షలతో 10 పనులను, వెంకటనగరంలో రు. 20 లక్షలతో 9 పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొంతమూరు బొప్పన కాలనీ ఏరియాలో రు. 40 లక్షలతో అంతర్గత రహదారులు సిసి డ్రైన్లు, కళ్యాణ్ నగర్ రోడ్డు ఏరియాలో రు. 55 లక్షలతో అంతర్గత సీసీ రహదారులు డ్రైన్స్, కొంతమూరునుంచి కాతేరు రోడ్ ఏరియాలో రు.20 లక్షల రూపాయలతో అంతర్గత రహదారులు సిసి డ్రైన్లు,చీకట్ల రంజిత్ కుమార్ ఇంటివద్ద నుంచి జిల్లా పరిషత్తు స్కూల్ మీదుగా శ్రీ సాయి ఎనక్లేవ్ వరకు రు.10 లక్షల రూపాయలతో సిసి డ్రైన్ నిర్మాణం శంకుస్థాపనకు చేసుకోవడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

-మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు, కుళాయిలు, పైప్ లైన్‌ను ప్రారంభించిన మంత్రి వేణుగోపాలకృష్ణ :- అనంతరం కాతేరు గ్రామంలోని శాంతినగర్ లో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణ శాఖ ద్వారా 53.10 లక్షల రూపాయలు నిర్మించిన రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్, త్రాగునీటి కొళాయిలో పైప్ లైన్ లో మంత్రి వేణుగోపాలకృష్ణ ప్రారంభించారు. ప్రతి గ్రామంలో త్రాగునీటి అవసరాలను గుర్తించి ప్రభుత్వం జలజీవన్ పథకంలో ద్వారా గ్రామ ప్రజలు తాగునీటి అవసరాలను పరిష్కరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎండిఓ డి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ సంపత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ బాబు, ఏఈ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, మాజీ సర్పంచులు అత్తిలి బీమా శంకరం, ఆచంట వీర వెంకట సుబ్బారావు, మండల జెసిఎస్ కన్వీనర్ తాడికొండ విష్ణుమూర్తి, స్థానిక నాయకులు ఏం ఏం ఆలి, చెరుకూరి సత్యనారాయణ, వీర్లపల్లి ఏసు, ఆచంట కళ్యాణ్, దుర్గారావు, సచివాలయ్య కన్వీనర్ లో గృహ సారుదులు, వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శిలు విజయ రెడ్డి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర డిఐజి, జిల్లా ఎస్పీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట భీమేశ్వరస్వామిని రాష్ట్ర డిఐజి జివిజి అశోక్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి చేరుకున్న డిఐజి అశోక్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లకు ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు భీమేశ్వర స్వామికి , బాలా త్రిపుర సుందరి అమ్మ వారికి అభిషేకాలు, విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నంది మండపంలో వారికి ఆలయ పండితులు ఆశీర్వచన పూజలు చేపట్టారు. వారికి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. వారివెంట పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి, స్థానిక సి ఐ సురేష్ తదితరులు ఉన్నారు.

## మానసిక దివ్యాంగుల సర్వే విజయవంతం చేయాలి

**- ఎంపీడీవో ఎస్‌డి శ్యాంసుందర్**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఈనెల 14 వరకు నిర్వహించే మండల స్థాయిలో మానసిక దివ్యాంగుల సర్వేను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సామర్లకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ డి శ్యాంసుందర్ పేర్కొన్నారు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ మరియు వార్డు సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు ఎంఆర్సిసి సిబ్బంది లతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి 2 పి పుల్లయ్య అధ్యక్ష వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో శ్యాంసుందర్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులను గుర్తించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని అన్నారు దీనిలో భాగంగా ఈరోజు నుంచి ఈ నెల 14వ తేదీ వరకు ఆయా గ్రామా వార్డు సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు పార్ట్ టైం టీచర్లు సిఆర్పిలు వాలంటీర్లు ఐఈడీఎస్ టీచర్లు సర్వే పూర్తి చేయాలని అన్నారు సామర్లకోట మండల పరిధిలో 314 మంది మానసిక దివ్యాంగులు ప్రస్తుతం ఉన్నారని వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు భవిత కేంద్రం ద్వారా విద్యను అందిస్తుందని తెలిపారు అయితే ఇంకా సర్వేలో నమోదు కాని సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలు ఉంటే వారిని సర్వేలో గుర్తించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు ప్రతి వాలంటరీ పరిధిలో 50 కుటుంబాలు ఉన్న కారణంగా ఇంకా ఎవరైనా దివ్యాంగులు ఈ సర్వేలు నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయాలని ఆయన ఆదేశించారు మండల విద్యాశాఖ అధికారి టు పి పుల్లయ్య మాట్లాడుతూ భవిత కేంద్రంలో నమోదు కాని పిల్లలను తప్పనిసరిగా ఈ సర్వేలో గుర్తించాలని అన్నారు 0 నుండి 18 ఏళ్లలోపు పిల్లలను భవితా కేంద్రంలో కానీ పాఠశాలలో గాని చేర్చాల్సి ఉందన్న అన్నారు సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో ఈ సర్వే పారదర్శకంగా నిర్వహించి రిపోర్టులు మండల విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలని తెలిపారు తదుపరి రిపోర్టులను ఈనెల 15వ తేదీన జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని అన్నారు కార్యక్రమంలో ఐడిఎస్ టీచర్ దుర్గాప్రసాద్ దిశ వన్ స్టాప్ అధికారిని జమీమా సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు సిఆర్పిలు భవిత కేంద్ర సిబ్బంది పార్ట్ టైం టీచర్లు పాల్గొన్నారు.

## 13వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధమే' కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ది. 07/03/2024న కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిట్టి ఇంచార్జ్ ముత్తా శశిధర్ గారి నాయకత్వంలో పాలికశివ ఆధ్వర్యంలో 13వ డివిజన్ సాంబమూర్తినగర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో దళితుల పథకాలు తీసేసిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాకా ఎక్కువగా నష్టపోయింది ఎవరంటే అది ముఖ్యంగా దళితులని అన్నారు. స్మార్ట్ సిటి నిధులతో రోడ్డు మీద రోడ్డు వేసి ఇది దళితుల ఖర్చుగా వారి ఖాతాలోకి వేసిన ఖ్యాతి వై.సి.పి. పార్టీదే అన్నారు. శంఖుస్థాపనలు దండిగా చేస్తారనీ కానీ ప్రారంభోత్సవాలే జరగవనీ కారణం వీళ్ళకి చిత్తశుద్ధి లేకపోవడమే అన్నారు. అదేవిధంగా మైనార్టీలైన ముస్లింలు కూడా మోసపోయారనీ జరిగిన నాలుగు రంజాన్లకు ఈ ప్రభుత్వం మొండిచెయ్యి చూపిందనీ విమర్శించారు. 27 పథకాలు ఎత్తేసారనీ, షాదీముబారక్ తీసెస్తే కోర్టు ద్వారా దాన్ని సాధించాము తప్ప ఈ వై.సి.పి. చేసినది ఏమీలేదన్నారు. జనసేన తెలుగుదేశం మీ ముందుకు వస్తోందనీ ప్రజల మద్దతు ఇచ్చి ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధమంటూ ప్రజలతో కలిసి నినదించారు. కార్యక్రమంలో పాలిక శివ, సలీం, దవులూరి శ్రీనివాస్, కొమ్మన సురేష్, బడగంటి శ్రీను, చొల్లంగి శ్రీను, శ్రీహరి, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గ్రస్తులకు సంవత్సరనికి ఎంఆర్సీ చెప్పల్స్ పంపిణీ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి భారిన పడిన వారికి నిత్య జీవితంలో కావలసిన అవసరాలను గుర్తించి వారి జీవితాలు మరింత మెరుగైన జీవితం అనుభవించేలాగా ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు దాతృత్వంతో సహకరిస్తున్నారని అదనపు డిఎంహెచ్ఓ, డిఎల్ఏటీవో డా. ఎన్. వసుందర అన్నారు. గురువారం స్థానిక బొమ్మూరు వివేకానంద కాలనీ మరియు ఎమ్మానుఎల్ హెల్పింగ్ హ్యాండ్ లేప్రసి కాలనీ నందు కుష్టు వ్యాధి గ్రస్తులకు డా. ఎన్.వసుంధర ఆద్వర్యం లో రోగులకు వాకర్లు చేతికర్రలు సెల్ఫ్ కేర్ కిట్లు సొంత కార్చులతో కొనుగోలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా డా. ఎన్. వసుందర మాట్లాడుతూ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా సంకకర్రలు సేకరించి అందించడం జరిగినదన్నారు. నిత్య జీవన కావలసిన అవసరాలను గుర్తించి వారి జీవితాలు మరింత మెరుగైన జీవితం అనుభవించేలాగా ప్రభుత్వం ద్వారా తగు చర్యలు జిల్లా లోని అందరూ కుష్ఠ వ్యాధి గ్రస్తులను ఆనంధమగా ఉండేలాగా కృషి చేస్తున్నారన్నారు. లెప్పర్సీ వ్యాధి గ్రస్తులకు సంవత్సరానికి ఎంఆర్సీ చెప్పల్స్ప్రతి పేషెంట్ కు అంధించడమే కాకుండ రాజమండ్రి పరిసర ప్రాంతాలలోను స్వచ్ఛంధంగా దాతలను ఏర్పాటు చేసుకుని రోగులకు కావలసిన అన్నీ ఉపయోగకరమైన వస్తువాలను అందించడం జురుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముక హెూమియో వైధులు స్వర్గీయ డా. కొప్పిరెడ్డి సుబ్బారావ్ స్వర్గీయ శ్రీమతి. సుధ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రముక హెూమియో వైద్యులు కొప్పిరెడ్డి. రామకృష్ణ శ్రీమతి విష్ణు లేప్రసి పేషెంట్ లకు సెల్ఫ్ కేర్ కిట్లు పండ్లు పలహారములు అందించడం జరిగినది.ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా డిఎల్ఏటీఓ డా.ఎన్. వసుంధర, దోవలేశ్వరం పి. హెచ్. సి. మెడికల్ ఆఫీసర్ డా.జగదీష్ ,డీపీయంఓలు ఏం. శివ కుమార్, ఏం.దావిదు జె.వీరాజు రిటైర్డ్ డీపీయంఓ పి. వి. కృష్ణ రావు, ఎంఎల్ హెచ్ పి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా టిడిపి శంఖారావం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటా శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, రైతులు, యువత వద్ద నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిటీ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లుతోపాటు మహిళా కార్యకర్తలు మండల పరిధిలోని 17 గ్రామాల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాన్ని గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం ఆత్రేయపురంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం సూపర్ సిక్స్ కరపత్రలు ఇంటింటికి పంపిణీ చేస్తూ పథకాలను గురించి వివరించారు. మెర్లపాలెం గ్రామంలో గురువారం శంఖారావంలో భాగంగా టిడిపి నాయకులు 47వ, 48వ బూత్‌ల పరిధిలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మెర్ల రాము, టిడిపి అధ్యక్షుడు మల్లవరుపు నాగరాజు, యూనిట్ ఇంచార్జ్ మెర్ల లక్ష్మీపతి, అద్దారి వెంకట లక్ష్మి, బూత్ కన్వీనర్ పువ్వల నాగరాజు, జనసేన నాయకులు పూల పాలరాజ్, మెర్ల అదిబాబు, మెర్ల ఏసుబాబు, మెర్ల మణికంత, మెర్ల ఆంజనేయులు, రంకిరెడ్డి కొండయ్య తదితరులు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గృహిణులకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, తల్లికి వందనం పేరిట ఒక్కొక్క విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సాయం, అన్నదాతలకు వ్యవసాయ పెట్టుబడి కింద రూ.20,000 ఆర్థిక సాయం, 18 నుంచి 60 సంవత్సరములు వరకు మహిళలకు మహిళా చేయూత పథకం కింద ఒక్కొక్కరికి రూ.18,000 వంతన అందించే ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగ యువతకు అందించే 3000 రూపాయలు ఆర్థిక సాయం, బీసీ డిక్లరేషన్‌లో భాగంగా 50 సంవత్సరాలు దాటిన బీసీ మహిళలకు 4000 పెన్షన్ పథకాల గురించి వివరించారు. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు శంకరావం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ చేయూత ద్వారా 4 వ విడతలో 85,311 మంది లబ్దిదారులకు 160 కోట్లు జమ

**- కలక్టర్ మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక సామాజిక స్వావలంబన లక్ష్యంగా 4 వ వైయస్సార్ చేయూత ద్వారా జిల్లాలోని 85,311 మంది మహిళా లబ్ధిదారులకు రూ. 159 కోట్ల 96 లక్షల మేర ఆర్థిక ప్రయోజనాన్ని నేరుగా వారీ బ్యాంకు ఖాతాలకు జమ చెయ్యడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత తెలియ చేశారు. గురువారం ఉదయం అనకాపల్లి జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి వైయస్సార్ చేయూత కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలకు చేయూత ఆర్థిక సహాయం జమ చేయడం జరిగింది. స్థానిక వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, మహిళా లబ్దిదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న పథకాలు ప్రయోజనం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతోందని అన్నారు. వైయస్ఆర్ ఆసరా ద్వారా లభిస్తున్న ఆర్థిక సహాయం తో పెట్టుబడి పెట్టీ శాశ్వత ఆదాయ వనరులను అభివృద్ధి కోసం వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో మహిళల ఆర్థిక సాధికారిత పెంచే క్రమంలో 45 నుందున్ట్ మహిళలు అర్హత కలిగిన వారికి రూ.18,750 లు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న పాల వెల్లువ కింద పాడి పశువులను కొనుగోలు చేసి మరింత ఆర్థికంగా బలోపేతం కావాలని, అదే విధంగా చిరు వ్యాపారాలు కొసం ఈ మొత్తాలను పెట్టుబడి సహాయంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లడుతూ, తూర్పు గోదావరీ జిల్లా కి చెందిన మహిళా లబ్దిదారులకు గత నాలుగు విడతల్లో రూ.633 కోట్ల 25 లక్షలు మేర ఆర్థిక ప్రయోజనాన్ని అందచేయ్యడం జరిగిందన్నారు. 2020-21 ఏడాది తొలి విడతలో 74,096 మందికి 141 కోట్లు, 2021-22లో రెండో విడతగా రూ.158 కొట్లు , 2022-23 లో మూడో విడత లో 92,970 మంది లబ్ధిదారులకు రు 174 కోట్ల 32 లక్షలు అంద చేసినట్లు తెలిపారు. జగనన్న ప్రభుత్వము మహిళల ఆర్థిక సాధికారిత దిశగా ప్రాదాన్యత ఇస్తూ పెద్ద పీట వేస్తూ, దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, పిడి డి ఆర్ డి ఎ - ఎన్ వివి ఎస్ మూర్తి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ, స్వార్ధ ప్రయోజనాల కోసం కాపు జాతిని తాకట్టు పెట్టొద్దు

**- కాపునాడు నేతలు హెచ్చరిక**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాపు కులస్తులను రానున్న ఎన్నికలల్లో ఓటు బ్యాంకులుగా చూడవద్దని, ఏ పార్టీకి చెందిన నాయకులైన కాపు సామాజికవర్గ మనోభావాలను పరిగణలోకి తీసుకుని వారికి అందవలసిన రిజర్వేషన్ సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు పురంశెట్టి మంగారావు కోరారు. కాపు నాయకులు చేగొండి హరిరామజోగయ్య, ముద్రగడ పద్మనాభం ల ద్వయం వారి వారసత్వ ప్రయోజనాల కోసం స్వార్ధ రాజకీయాలకు తెరతీసారని, కాపు ఇతర ఉపకులాల ప్రజలు వారిని అనుసరించే ప్రశ్నేలేదన్నారు. కాపులను వెనుకబడిన తరగతులుగా గుర్తించి తక్షణమే రిజర్వేషన్ సదుపాయాలు కల్పించే సత్తా ఉన్నా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని పొందుపరచాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కాపునాడు కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మాట్లాడారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కాపునాడు కీలకపాత్ర పోషించి కాపులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కాపునాడు కార్యనిర్వాహక అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్ మాట్లాడుతూ వెనుకబాటు తనంలో మగ్గుతున్న కాపు, తెలగా, బలిజ, ఒంటరి, మున్నూరు ఉప కులాల అభివృద్ధికి రాజకీయ పార్టీలు డిక్లరేషన్ ప్రకటించాలని కోరారు. కాపు డిక్లరేషన్‌లో భాగంగా 20 అంశాలతో కూడిన డిక్లరేషన్‌ను ఆయన విడుదల చేసి అమలు చేయాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ముందుగా స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు, పిల్లా వెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి రామదాసుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లాలో వివిధ నియోజక వర్గాలకు, మండలాలకు చెందిన కాపునాడు కన్వీనర్లకు నియామక పత్రాలు అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు పత్తి దత్తుడు, గంగుమళ్ళ శ్రీనివాస్, త్సవటపల్లి నాగు, ఉంగరాల అబ్బులు, కాయల సూరిబాబు, కోటిపల్లి ధర్మరాజు, కాకిలేటి దుర్గారావు, తోట శ్రీనివాసరావు, నంద్యాల చంటి, పోతు కాశి, యార్రా గణపతి తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట మహిళ మరో ప్రపంచ రికార్డ్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** లక్షద్వీప్‌లోని కిల్తాన్ ద్వీపం నుండి కడమత్ ద్వీపం వరకు లోతైన సముద్రంలో 38 కిలోమీటర్లు 18 గంటలలో ఈదిన మొట్టమొదటి స్విమ్మర్‌గా రికార్డు సృష్టించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన 51 ఏళ్ల అంతర్జాతీయ ఓపెన్ వాటర్ స్విమ్మర్ గోలి శ్యామల గతంలో భారత్, శ్రీలంక మధ్యనున్న 30 కిలోమీటర్ల పొడవున్న పాక్ జలసంధిని 13 గంటల 43 నిమిషాల్లోనే ఈది ప్రపంచ రికార్డ్ సృష్టించిన రెండవ మహిళగా నిలిచారు.

## ఎన్నికల విధులను బాధ్యతాతో నిర్వర్తించాలి

**- మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి**

**- సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎం.సి.సి, వీడియో వ్యువింగ్ టీమ్స్, అకౌంటింగ్ టీమ్స్ కు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ట్రై శిక్షణ కార్యమము నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ మాట్లడుతూ, రానున్న ఎన్నికల్లో వివిధ బాధ్యతలను కేటాయించిన అధికారులు, సిబ్బంది నిబద్దత కలిగి, జవాబు దారి తనంతో నిర్వహించాల్సి ఉందన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం, వాటికి సంబందించి ఎటువంటి ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవలసి ఉంటుందన్నారు. ఆయా బృందాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు విషయంలో ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
8 మార్చి 2024


## నేటి సమాజంలో మహిళలు సాధించిన విజయాలు మరువలేనివి



– డిఎస్పి కె.లతాకుమారి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో మహిళలు సాధించిన విజయాలు వారి కృషిని మరువలేనివని, పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారి తెలిపారు. గురువారం పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఎస్పి కె.లతాకుమారి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిణిలకు, మహిళా అధ్యాపకులకు నేటి సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులు అనుగుణంగా ఎలా ఉండాలో ఆమె తెలిపారు. అలాగే మహిళలు సాధించిన విజయాలు, మహిళా సాధికారిత, వాటి అవసరతను, ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ఇఓ ఎన్.జెన్నిబాబు, ప్రిన్సిపాల్ డా.ఇ.సర్వ రామేశ్వరుడు, కె.పెదకాపు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ వి.సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు, కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థిణిలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం మండలంలో ఫ్లాగ్‌మార్చ్



– ఎస్సై వెలుగుల సురేష్ ఆధ్వర్యంలో

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర పోలీస్ దళాలు, కాకినాడ జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్, పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారిల ఆదేశాల మేరకు మండలం, పట్టణంలో లో పనిచేస్తాయని, ఎస్సై వెలుగుల సురేష్ తెలిపారు.

దీనిలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ మండలంలో దివిలి, చంద్రమాంపల్లి, తాటిపర్తి, కట్టమూరు, ఎన్‌టిఆర్ నగర్ కాలనీలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై వెలుగుల సురేష్ తెలిపారు.

# మహిళలంతా జగనన్నకు అండగా ఉండాలి

– ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న మంత్రి వనిత
– 2024లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి
–హోంమంత్రి తానేటి వనిత ఉద్ఘాటన

**గోపాలపురం,మేజర్ న్యూస్ :** మహిళలను అమితంగా అభిమానించే జగనన్నకు మహిళలంతా అండగా నిలవాలని హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకాతిరుమల మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె కొమ్మర గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించిన డ్వాక్రా మహిళలు, వివిధ శాఖల మహిళా ఉద్యోగుల సమక్షంలో ఆమె కేక్‌ను కోసి అందరికీ స్వయంగా తినిపించారు. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి మహిళలకే పెద్దపీట వేశారని..అన్ని ప్రభుత్వ పథకాలను మహిళలు పేరుమీదే అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్లస్థలాలు, ఇళ్లు మహిళల పేరునే మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు స్వయం సంమృద్ధి సాధించాలనే లక్ష్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళల పేరునే రుణాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలో మార్చి 8న మాత్రమే మహిళా దినోత్సవం.. కానీ జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలకు ప్రతిరోజు మహిళా దినోత్సవమే అని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వంలో మహిళలు ఎప్పుడూ మహారాణులే అని ఉద్ఘాటించారు.



– నేను సిద్ధం.. మా బూత్ సిద్ధం..కార్యక్రమం

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నేను సిద్ధమని.. బూత్ స్థాయిలో తమ ఏజెంట్లు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకాతిరుమల మండలానికి చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. బుధవారం రాత్రి స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహించారు. "ట్వంటీ ట్వంటీ ఫోర్.. జగనన్న వన్స్ మోర్" అని హోంమంత్రి తానేటి వనిత నినాదాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు చాలా ప్రధాన పాత్ర పోషిస్తారన్నారు. నకిలీ ఓట్లు, దొంగ ఓట్లు లేకుండా అందరి బాధ్యతతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు కొన్ని జగనన్న ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నాయని, వాటిని ధైర్యంగా తిప్పికొట్టాలని ఏజెంట్లకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వేంకటేశ్వరరావు (జీ వీ), మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక 9వ సచివాలయం పరిధిలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనుషరాయ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వైద్యురాలు డా.అనుషరాయ్ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు 14 రకాల టెస్టులు నిర్వహించి, ఉచితంగా మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ శిబిరం నందు పలువురు వైద్యులు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 373 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని, డా.అనుషరాయ్ తెలిపారు. డాక్టర్లు డా.బి.విజయ శేఖర్, డా.ఆర్.జగదాంబ, డా.ఎన్.నిహారిక, డా.పి.సత్యవంశీ తదితరులు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఫార్మసిస్ట్ విమల, సచివాలయ అడ్మిన్ తోట సత్యప్రసాద్, సిహెచ్.తేజ, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలి

– టిడిపి శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తల డిమాండ్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** టిడిపి అసెంబ్లీ టిక్కెట్లలో శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలని టిడిపి శెట్టిబలిజ సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో టిడిపి శెట్టిబలిజ నాయకులు గురువారం సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడిపి జనసేన ప్రకటించిన సీట్లలో కనీసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా శెట్టిబలిజలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే నిలిచిన శెట్టిబలిజలకు తగిన ప్రాధాన్యత కల్పించకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వైసీపీలో ఇప్పటివరకు ప్రకటించిన సీట్లలో మూడు అసెంబ్లీ రెండు ఎంపీ సీట్లను శెట్టిబలిజలకు కేటాయించారన్నారు. ఆ పార్టీకి ధీటుగా కాకపోయినా కనీసం రెండు అసెంబ్లీ సీట్లను ఒక ఎంపీ స్థానం అయినా శెట్టిబలిజలకు కేటాయిస్తే తమ సామాజిక వర్గీయుల్లో ఓట్లను అడిగేందుకు వీలుంటుందనీ అన్నారు. ఇప్పటికైనా టిడిపి, జనసేన అధినాయకులు స్పందించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న శెట్టిబలిజలకు కనీసం రెండు అసెంబ్లీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు అసెంబ్లీ సీట్లను తమ వర్గీయులకు ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా ఏంటో చూపిస్తామని చెప్పారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గంలో టిక్కెట్ ను రెడ్డి సుబ్రహ్మణ్యం కు కేటాయించాలని కోరారు. రామచంద్రపురం నియోజకవర్గంలో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పార్టీ నీ తన భుజాలపై వేసుకుని పార్టీని ముందుకు నడిపించారన్నారు. అలాంటి వ్యక్తికి ఇప్పటివరకు సీటు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భక్తుల సౌకర్యార్థం

– తహాశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జీడిగుప్ప పెర్రీ, పాయింట్ వద్ద, ఏర్పాట్లు చేశారు. వేలేరుపాడు మండలంలోని కటుకూరులో శివాలయానికి భారీగా భక్తులు వెళ్లే అవకాశం ఉన్నందున ఉచితంగా భక్తులకోసం ఏర్పాటు చేయడం జరిగిందని,వరరామచంద్రాపురం తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, తెలిపారు.గురువారం ఇబ్బందితో సమావేశం నిర్వహిం చారు.పెర్రీ పాయింట్లో తీసుకోవలసిన జాగ్రత్తలు ఇబ్బందికి, వివరించారు.కెపాసిటీకి, మించిబోట్‌లో ప్రయాణించవద్దని సూచిం చారు.ఎవరికీ అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్.ఐ. రామకృష్ణ, ఇబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ వి ఎమ్ గోడౌన్ తనిఖీ



– శిక్షణ నిమిత్తం పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు 18 చొప్పున బ్యాలెట్ యూనిట్స్ అందచేత
– కలెక్టర్ కె.మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సాధారణ తనిఖీల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లాకు సంబందించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాడ్స్ ను భద్ర పరిచిన గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చెయ్యడం జరిగిందని, మరియు ఈ వి ఎమ్ లపై శిక్షణ నిమిత్తం పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు 18 చొప్పున బ్యాలెట్ యూనిట్స్ అందచేసే చర్యలు తీసుకోవడం జరిగిందనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా కె. మాధవీలత తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఏర్పాటు చేసిన ఈ వి ఎమ్స్ భద్రపరచిన గోడౌన్ ను రాజకీయ పార్టీలతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా అత్యంత పారదర్శకంగా నిర్వహించే క్రమంలో ఎన్నికల అధికారులకి, సిబ్బందిని శిక్షణ ఇచ్చే క్రమంలో నియోజక వర్గాలకు ముందస్తుగా ఈ వి ఎమ్ మిషన్స్, వివి ప్యాట్స్ లని కేటాయించడం జరుగుతోందని అన్నారు. ఆక్రమంలో రాజకీయా పార్టీలు ప్రతినిధుల సమక్షంలో ఈ వి ఎమ్ లని భద్ర పరచిన గోడౌన్ ను తెరవడం జరిగిందనీ పేర్కొన్నారు. వీటి ద్వారా నియోజక వర్గ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వీటిని ఆయా నియోజక వర్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉంచి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత తిసుకుని రావడం జరుగుతుందనీ అన్నారు. వీటిని ఎన్నికలలో వినియోగించడం జరగదని, ఏ ఏ నియోజక వర్గానికి శిక్షణ నిమిత్తం పంపిన ఈ వి ఎమ్, వివిప్యాట్ ల వివరాలు రాజకీయ పార్టీల కు అందజేస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట డి ఆర్వో జి. నరసింహులు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, అర్బన్ తహసిల్దార్ కె. ఆంజనేయులు,, , రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి బి.రామచంద్ర రావు, టిడిపి – సలది ఆనంద్, వైయస్ఆర్ సీపీ – రాయుడు గణేష్ , టిడిపి సిహెచ్ . శ్రీనివాస రావు, అప్ వై.శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఎన్నికల డిటి సునీల్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– ప్రిన్సిపల్ డా॥రామచంద్ర



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం, ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి (ఆర్ట్స్) కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను మహిళా సాధికార విభాగము మరియు ఉమెన్ జేఏసీ వింగ్ ఈస్ట్ గోదావరి వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్. కే. మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో వున్నతిని సాధించాలని ఆకాంక్షించారు. సుధా మూర్తి లాంటి ఎంతోమంది స్పూర్తిదాయక మహిళల ఘనతను గురించి మాట్లాడారు.అంతేకాకుండా కళాశాల చరిత్రలో మొదటిసారి ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి, ఫస్ట్ ఎం.కామ్. చదువుతున్న బి. ప్రవళిక అనే విద్యార్థినిని , విద్యార్థి దశలోనే వ్యాపారవేత్తగా జ్యూట్ బ్యాగ్ స్టార్ట్ అప్ ను నిర్వహించినందుకు గాను అభినందిస్తూ ఆమెను మహిళా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ గారి స్థానంలో కూర్చోపెట్టి సన్మానించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ శ్రీశైల శాస్త్రి గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీలు చేసే సేవ కుటుంబానికి, సమాజానికి ఎంతో విలువైనదని, ఆ స్త్రీ గొప్పతనాన్ని మనమందరం గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ తాహాసిల్దార్, ఉమెన్ జేఏసీవింగ్ ఛైర్మన్ (తూర్పుగోదావరి జిల్లా ) ఎం.ఎన్.ఎల్ వందన మాట్లాడుతూ మహిళలు తాము పని చేసే దగ్గర పనిని ఒత్తిడిగా భావించక ఒక సవాలుగా స్వీకరించి చేయాలని అప్పుడు వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సందేశం ఇచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి సోనీ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అప్పుడు మాత్రమే తమ బాధ్యతలను నిర్వర్తించ గలరని, కుటుంబ బాధ్యత స్త్రీ పై వుంటుంది కాబట్టి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో మహిళ అధ్యాపకులకు మరియు విద్యార్థినులకు అనేక పోటీలను నిర్వహించి, బహుమతులను అందించారు. కళాశాల మహిళా సాధికార విభాగం కోఆర్డినేటర్ శ్రీమతి విజయశాంతి, సభ్యులు మరియు ఇతర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొక్కల ఉత్పత్తి నేపథ్యంలో కేంద్ర కారాగారం. నగర పాలక సంస్థ మధ్య అవగాహన ఒప్పందం



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** గురువారం మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. దినేష్ కుమార్ , సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, రాజమహేంద్రవరం యస్. రాహుల్ వారి మధ్య మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ అమలు చేయబడింది. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో పూలమొక్కలు, గ్రౌండ్ కవర్ ఫోలేజ్ మొక్కలు, ఇండోర్ %ద% అవుట్డోర్ మొక్కలు మరియు అవెన్యూ మొక్కలు వంటి అలంకారమైన మొక్కల ఉత్పత్తి కోసం నర్సరీని ఏర్పాటు చేసి, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్కు అందించడానికి, కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి, బ్యూటిఫికేషన్ మరియు ల్యాండ్ స్కేప్ పనుల కోసం మంచి నాణ్యమైన మొక్కలను క్రమం తప్పకుండా మూడు సంవత్సరాలు సరఫరా చేయడం కోసం వారు నర్సరీ పెంపకం మరియు మొక్కల పెంపకంలో యువ ఖైదీలలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో జైళ్ల శాఖతో భాగస్వామ్యంలో ప్రవేశించారు. సాంకేతికతలు మరియు వారి ఖైదు ముగిసిన తర్వాత జీవితంలో గ్రామీణ %ద% పట్టణ ప్రాంతాలలో సమాజంలో మంచి జీవితాన్ని గడపడానికి ఉపాధి లేదా ఆదాయ అవకాశాలను పొందుతూ గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపడానికి ఇది ఒక శుభపరిణామము అని కమిషనర్ కె. దినేష్ కుమార్, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ యస్. రాహుల్ ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమము నందు రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. దినేష్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, సెంట్రల్ జైలు, రాజమహేంద్రవరం యస్. రాహుల్, మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. పాండు రంగా రావు, సెంట్రల్ జైలు డిప్యూటి సూపరింటెండెంట్ యం. రాజకుమార్, మునిసిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ దేవానంద్ కుమార్ మరియు సురేష్ కుమార్, జైలర్ పాల్గొన్నారు.

# పిఠాపురం నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా...

– అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు అందిస్తాం
– పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు అందిస్తామని పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జగనన్న ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం ఎమ్మెల్యే పెండెం దొరబాబుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని, సచివాలయ వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఎటువంటి లంచాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతను త్రికరణ శుద్ధితో నిర్వహిస్తానని, 2009 నుండి 2014 వరకు పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డాను అని, 2019 నుండి ఇప్పటివరకు కాకినాడ పార్లమెంటు సభ్యురాలుగా కొనసాగుతూ... పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి అనేక రకాలుగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా పిఠాపురం నియోజవర్గంలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. మరొకసారి సీఎం జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. వైఎస్ఆర్సిపి అమలు చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు, వైస్ చైర్మన్ లు పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, కొత్తపల్లి పద్మ బుజ్జి, బాలిపల్లి రాంబాబు, బండి రవి, నల్లమిల్లి పవన్ కుమార్, కొత్తెమ్ దత్తుడు, రావుల మాధవరావు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్‌లో అన్ని గ్రామాలలో ఓ.హెచ్.ఆర్. ట్యాంక్‌లు క్లీనింగ్

– డిఎల్‌పిఓ ఎం.బాలామణి



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలోని 11 మండలాలలో ఉన్న 213 గ్రామ పంచాయతీలలో ఓ.హెచ్.ఆర్.ట్యాంకులను ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో క్లీనింగ్ చేయించడం జరిగినట్లు పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, డిపిఓ భారతి సౌజన్యల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. అన్ని ఓహెచ్‌ఆర్‌లను పంచాయతీ సిబ్బంది సహాయంతో శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజలందరికి పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీలలో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని ఈ సందర్భంగా కార్యదర్శులను ఆమె ఆదేశించారు. అలాగే రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఇఓ & పిఆర్‌డిలకు, పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లకు ధరఖాస్తులకు ఆహ్వానం

– 1వ తరగతిలో ఉచిత ప్రవేశాల కోసం
– ఈ నెల 25 వరకు గడువు
– డివైఇఓ ఆర్.జె.డి.రాజు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద పిల్లలకు 25శాతం సీట్లు ప్రవేశాలకు ధరఖాస్తులు కోరనున్నట్లు (ఇన్‌చార్జి పిఠాపురం) డివైఇఓ ఆర్.జె.డి.రాజు ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టి వర్గ పిల్లలు, అనాధలు, హెచ్‌ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు ఇందుకు అర్హులని తెలిపారు. తమ నివాస ప్రాంతాలకు సమీపంలోని ఐబి, సిబిఎస్ఇ, ఐ.సి.ఎస్.ఇ., స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ నెల 25లోగా ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు తమ ఆధార్, ఇతర ధృవపత్రాలతో ఫ్ట్రజు://ఎంవ.ఖజూ.ప్రశీజ.అఆ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 180042585992 సంప్రదించాలన్నారు. మండల విద్యాశాఖాధికారి, మండల వనరుల కేంద్రం, గ్రామ సచివాలయాలలోను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని డివైఇఓ ఆర్.జె.డి.రాజు తెలిపారు.

## ఎన్నికల నియమావళిపై ఏఈఆర్వోలకు సూచనలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమావళిని తు.చ. తప్పకుండా (ఎంసిసి) పాటించాలని ఈఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. గురువారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఏఈఆర్వోలకు మరియు ఎన్‌సిసి టీమ్ హెడ్‌లకు మోడల్ కోడ్‌కు సంబంధించి సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఈఆర్వోలు కె.వి.పద్మావతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఎం.ఉషారాణి, జె.రామారావు, సామర్లకోట ఎంపిడిఓ, ఆర్డీఓ కార్యాలయ ఏఓ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

– ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్‌లు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలోని పారిశుధ్యంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రకాష్, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, రెండవ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ సుబ్రహ్మణ్యేశ్వరరావు లు ఆదేశించారు. గురువారం పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ డిఇ ఆదినారాయణ ఆధ్వర్యంలో కౌన్సిల్ ఆత్యవసర సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. కౌన్సిలర్లు విజ్ఞపు రాజశేఖర్, ఆరెళ్ళ రాఘవ మాట్లాడుతూ పెద్దాపురంలో పందులు, కుక్కలు ఎక్కువగా పెరిగిపోయాయని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. 2వ వార్డు కౌన్సిలర్ ఆకుల కృష్ణబాపూజీ మాట్లాడుతూ టిడ్కో అపార్ట్‌మెంటులను త్వరితగతిన అందజేయాలని ఆయన తెలిపారు. 20వ వార్డు కౌన్సిలర్ ఓబిలిశెట్టి నూకరత్నం మాట్లాడుతూ తన వార్డులో ఇప్పటిరకు ఏ అభివృద్ధి పనులు చేపట్టలేదని, సిసిరోడ్లు, డ్రైన్లు నిర్మించలేదని అలాగే గత 15 రోజుల నుండి మంచినీరు వార్డు ప్రజలకు రావడం లేదని ఆమె ప్రశ్నించారు. వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ సంబంధిత సమస్యలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఎస్సై దావీదురాజు, ఆర్వో వేదుల చంద్రశేఖరం, కౌన్సిల్ గుమస్తా (సి1) బత్తుల రవి, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.